

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

23 నవంబర్ 2025 పేజీలు : 08


ప్రజా సంక్షేమానికి..

## పెద్దపీట వేయండి

**ఉన్నతాధికారులతో జిల్లా జడ్జి శ్రీనివాస్**




*నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :*

నెల్లూరు జిల్లా కోర్టులో చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి శనివారం జిల్లా కోర్టు హాలులో వివిధ రకాల అంశాలపై ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ముఖ్యంగా నేషనల్ లోక్ అదాలత్ గురించి ట్రాఫిక్ గురించి, అలాగే వివిధ రకాల అంశాలపై అన్ని డిపార్ట్‌మెంట్‌లతో జిల్లా జడ్జి మాట్లాడారు. ప్రజలకు భద్రత కల్పించడంలో పూర్తిస్థాయిలో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్‌ను నిరంతరం క్రమబద్ధీకరించాలని సూచించారు. రోడ్ల మీద చికెన్ బిర్యానీ, నూడిల్స్ తదితర వంటకాలు వండి పౌరులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న వారిపై హెల్త్ ఆఫీసర్స్ చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి శ్రీనివాస్ సూచించారు. పౌరులకు ఇబ్బంది కలగకుండా అనేక అంశాలపై సంబంధిత శాఖాధికారులతో సమగ్రంగా చర్చించారు. కార్యక్రమంలో నెల్లూరు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, అడిషనల్ ఎస్పీ సౌజన్య, రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు, -మిగతా 2లో

## రోడ్డు ఆక్రమణలు తొలగింపు

*నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :*

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు స్థానిక కొత్తూరు హెచ్‌ఆర్ కళ్యాణ మండపం నుంచి తెలుగు గంగ కాలువ కార్యాలయం వరకు ఉన్న రోడ్డు ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల నేతృత్వంలో సిబ్బంది శనివారం చేపట్టారు. కమిషనర్ ఆధ్వర్యంలో గతంలో నిర్దేశించిన మార్కింగ్ వరకు జేసీబీ వాహనాల సహాయంతో రోడ్డు ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించి వేశారు.





రూ.14 లక్షలతో..

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

*నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :*

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్, హరనాధపురం కెవిఆర్ డొంక వద్ద 14.25 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ పనులకు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. -మిగతా 2లో



ఆర్భాటాలకు దూరంగా.. సేవా నిరతికి దగ్గరగా..

## ప్రశాంతమ్మ జన్మదిన వేడుకలు




*కోవూరు, మేజర్‌న్యూస్ :*



కోవూరు ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు ఆర్భాటాలకు దూరంగా, ఆప్యాయతానురాగాల మధ్య ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ హైదరాబాద్‌లోని హిందూపురం ఎమ్మెల్యే, సినీనటులు నందమూరి బాలకృష్ణ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో సిబ్బందికి వస్త్రదానం చేశారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు బసవతారకం దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నిత్యం క్యాన్సర్ పేషంట్లకు అలుపెరగకుండా ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి వస్త్రదానం చేసి తన సేవా నిరతి చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా సిబ్బందికి వస్త్రదానం చేయడం ఆనందంగా ఉందని వెల్లడించారు. హాస్పిటల్‌లో పర్యటించి అందుతున్న సేవ లను తెలుసున్నారు. ఎంతో ఉన్నత ఆశయంతో బాలకృష్ణ ఈ హాస్పిటల్‌ను తీర్చిదిద్దారని చెప్పారు. అంతకుముందు జూబ్లీ హిల్స్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారి ఆశీస్సులు అందుకున్నారు. షిరిడి సాయినాధుని దర్శించుకుని వేద ఆశీర్వాదం తీసుకున్నారు.

**మొక్కలు నాటిన కూటమి నాయకులు**

ఒక్క పిలుపు.. వందల మొక్కలకు ఊపిరిలిచ్చింది. పర్యావరణ పరిరక్షణకు బాసటగా నిలిచింది. తన జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు దూరంగా, పర్యావరణహితంగా నిర్వహించాలని, మొక్కలు నాటాలని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ -మిగతా 2లో

## చంద్రబాబు, లోకేష్‌ల సహకారంతో..

# కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి సహకారంతో ప్రభుత్వ నిధులతో పాటు స్వంత నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- భగవంతుని ఆశీస్సులతో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలంటూ.. అకాంక్ష



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన సందర్భంగా నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రశాంతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలలోకి రాక మునుపే వీపీఆర్ సహకారంతో పెద్ద ఎత్తున ధార్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి కోవూరు చరిత్రలో ఎన్నడూ లేని మెజారిటీతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు, తన సొంత నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. రైతాంగ కోసం తన సొంత నిధులతో రెండు మిషన్లు కొనుగోలు చేసి నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాలువల్లో పూడిక తీయించారన్నారు. నియోజకవర్గ మహిళకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు చేయించి అవసరమైన వారికి వైద్యం చేయించారన్నారు. అనేక మందిని క్యాన్సర్ బారిన పడకుండా కాపాడారన్నారు. నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి తగిన సహాయం చేస్తున్నారన్నారు. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న ప్రశాంతి రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు, సిరి సంపదలు ప్రసాదించాలని, రాజకీయంగా మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటూ ఆమెకు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పనబాక భూలక్ష్మి, ఎల్సీ రమణా రెడ్డి, శ్రీదేవి, పోల్ శెట్టి, దోర్నాల హరిబాబు, అమృల్లా, డాక్టర్ ఊరందూరు సురేంద్రబాబు, రసూల్, దర్శి హరికృష్ణ, ఉప్పు భాస్కర్, కంచి జ్ఞానేంద్ర, నన్నే సాహెబ్, అశం సురేష్, కృష్ణ, కోవూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పంతంగి రామారావు, ఇంటూరి విజయ్, కలికి సత్యనారాయణరెడ్డి, ఇందుపూరు మురళీకృష్ణ రెడ్డి, బుదవరపు శివకుమార్, గోపాల్, ఎస్కే మహమాద్, వావిళ్ళ భాస్కర్, సప్పరం వెంకటేశ్వర్లు, ఎస్కే వహీద్, కాకి భగవాన్, ఎస్కే రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు

### టీడీపీ, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఉచిత వైద్య శిబిరాలు




**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. కోవూరు మండల కేంద్రంలోని పివి ఆర్ కల్యాణ మండపంలో టిడిపి మాజీ మండలాధ్యక్షులు, తెలుగుయువత ఆధ్వర్యంలో మెడికవర్, జయభారత్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరంలో పాటు 130 మంది రక్తదానం చేశారు. కోవూరు టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇనుమడుగులో 150 మంది రక్తదానం చేశారు. విడవలూరు మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టీడీపీ నేతలు అడపాల శ్రీహరి రెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డిల ఆధ్వర్యంలో 106 మంది రక్తదానం చేశారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, మాజీ పట్టణ అధ్యక్షులు ఎంవి శేషయ్యల ఆధ్వర్యంలో 125 మంది రక్తదానం చేశారు. ఇందుకూరు పేట మండలంలో మండల పార్టీ అధ్యక్షులు ఏకొల్లు, పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది రక్తదానం చేయగా.. కొడవలూరు మండల పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో 170 మంది నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తమకున్న అభిమానాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అనే ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా భాగంగా ఆడంబరాలకు దూరంగా ఆమె జన్మదినం సందర్భంగా చెట్లు నాటడం, రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## పురుగు మందు సేవించి వృద్ధుడు ఆత్మహత్య

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఏబీఎన్ చర్చ్ కాంపౌండ్ ఆవరణలో పురుగుమందు సేవించి ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం వెలుగు చూసింది. వివరాల మేరకు దగదర్తి మండలం చవట పుత్తూరు గ్రామానికి చెందిన పులి ఎర్రయ్య (65) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గత రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి తప్పిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు



బంధువులను విచారిం చడంతోపాటు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరుణంలో ఏబీఎన్ కాంపౌండ్ ఆవరణలో ఓ వ్యక్తి మృతి చెందాడని పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ కర్ణాటక ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం పక్కన ఎరుకల మందు ఉండడంతో ఆత్మహత్య చేసుకున్నాడని నిర్ధారిం చారు. తొలుత గుర్తు తెలియని వ్యక్తిగా భావించి సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించారు. వారి బంధువులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతోపాటు పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. కాగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## రూ.14 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 18వ డివిజన్ అభివృద్ధికి 5 కోట్ల రూపాయల నిధులు కేటాయించామన్నారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, కో క్లస్టర్ ఇంచార్జ్ ఖాదర్‌బాషా, 18వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు పెనాక శ్రీనివాసు లురెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరు మురళి, కటకం చైతన్య, మన్నేపల్లి హరిప్రసాద్, కొల్లి పవన్ కుమార్ రెడ్డి, షేక్ చాన్ బాషా, పటాన్ బాబు, దగ్గులూరు భాస్కర్, అరికొండ మల్లికార్జున్, లెనిన్ బాబు, పఠాన్ అబ్దు ల్, రావుల దినేష్, మధు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేయండి

(మొదటి పేజీ తరువాయి)


తిరుపతి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ వైఓ నందన్, నెల్లూరు గూడూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్, అడిషనల్ ఎస్పీ, హౌసింగ్ డిపార్ట్‌మెంట్, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఇన్సూరెన్స్ కంపెనీ, బ్యాంకు, జైలు సూపరింటెండెంట్, డిఎంహెచ్ఓ సుజాత, మస్తానయ్య, వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, బార్ అసోసిషన్ అధ్యక్షులు అయ్యప రెడ్డి, సీనియర్ న్యాయవాది, నేషనల్ హైవేస్ న్యాయవాది యం.రవీంద్ర రెడ్డి, బ్యాంకు ప్యానెల్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమ్మ జన్మదిన వేడుకలు



(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గ నాయకులకు ఇచ్చిన పిలుపుతో నాయకులు, కార్యకర్తలు భారీగా స్పందించా రు. శనివారం నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో విస్తృ తంగా మొక్కలు నాటి ప్రశాం తమ్మపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. కొడవలూరు మండలం టీడీపీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, మల్లికార్జున్ తదితరులు రాజుపాలెం, అడ్డబజార్ వీధి తదితర ప్రాంతాల్లో ప్రశాంతమ్మ పుట్టినరో జు సందర్భంగా మొక్కలు నాటారు. టీడీపీ నాయకులు చెంచు కిషోర్, ఇతర నాయకులు పున్నూరులో, జగదేవిపేటలో ఇందుకూరుపేట మండలపార్టీ అధ్యక్షులు పవన్ కుమార్‌రెడ్డి మొక్కలు నాటి కేకు కట్ చేశారు. అలాగే బుచ్చిరెడ్డిపాలెం ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ఆధ్వర్యంలో 4వ వార్డు, 3వ వార్డుల్లో కౌన్సిలర్లు శివారెడ్డి, ప్రత్యూష, ఇతర నాయకులు మొక్కలు నాటారు. కోవూరు మండలం గుమల్లదిబ్బ గ్రామంలోని పాఠశాలలో మాజీ మండలపార్టీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, నాయకులతో కలిసి మొక్కలు నాటి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. సేవలో నిబద్ధత, ప్రజల కోసం పోరాడే ధైర్యవంతురాలు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అని కొనియాడారు. గడిచిన 17 నెలల్లో ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా వీపీఆర్ ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. నియోజవర్గంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు ఉచితంగా నిర్వహించారని వెల్లడించారు. నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తూ పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. మెగా జాబ్‌మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. టీటీడీ బోర్డు సభ్యురాలుగా శ్రీవారి భక్తులకు విశిష్ట సేవలు అందిస్తున్నారన్నారు. ప్రశాంతమ్మ ఆ భగవంతుడి ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని, మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు.



# లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్రప్రభుత్వం నోటిఫైచేసి అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఆత్మకూరులో శనివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ బస్టాండువద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వారు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొండమూరు హజరత్తయ్య, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు హెచ్.హరికృష్ణ, యుఈఈయు నాయకులు టి.పెంచలరావు, కె.ప్రసాద్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ మహబూబ్‌జానీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగేంద్ర, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు భాస్కర్, ఎల్‌ఐసి యూనియన్ నాయకులు టి.రమేష్, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2019లో లేబర్‌కోడ్‌లు అమలుకు ప్రభుత్వం యత్నించగా దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగామని, 2020లో సార్వత్రిక సమ్మె నిర్వహించామని, 2020 సెప్టెంబర్‌లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతాకోడ్, వృత్తిభద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్‌లను చట్టం రూపంలో తెచ్చారని తెలిపారు. కార్మికవర్గం నాలుగు లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తూ 2024 నవంబర్ 26న కార్మిక సంఘాల ఉమ్మడివేదిక, సంయుక్త కిసాన్ మోర్చాల ఆధ్వర్యంలో ఛలో డిల్లీతోపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామని వారు తెలిపారు. తాజాగా ఈఏడాది జూలై9న సుమారు 25కోట్ల మంది కార్మికులు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహించి తమ నిరసన తెలిపారన్నారు. కేంద్ర కార్మికసంఘాల సంయుక్త వేదిక బడ్జెట్ సంప్రతింపుల సమావేశంలో ఈకోడ్‌లను రద్దుచేసి భారత కార్మిక సదస్సు నిర్వహించాలని కోరారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికసంఘాల విన్నపాలను పెడచెవినపెట్టి కార్మిక వ్యతిరేక, యాజమాన్య అనుకూల 4 లేబర్ కోడ్‌లను అమలుచేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కోడ్‌లను రద్దు చేసేంత వరకు కార్మికవర్గం పోరాటాలు సాగిస్తుందని వారు హెచ్చరించారు.

# వసతులు కరువైన అధునాతన బస్టాండు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో అధునాతనంగా నిర్మించిన బస్టాండులో కనీసవసతులు కరువై ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నారు. గతంలో ఉన్న బస్టాండును తొలగించి రెండున్నర సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తన అన్న దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా దాదాపు 4కోట్ల రూపాయలకుపైగా వెచ్చించి అధునాతన బస్టాండును నిర్మించారు. ఈ బస్టాండుకు మున్సిపల్ నిధులు కూడా వెచ్చించారన్న విమర్శలు కూడా ఉండగా బస్టాండును అధునాతనంగా నిర్మించారే కానీ సౌకర్యవంతంగా నిర్మించలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఏదేమైనా గత ప్రభుత్వంలో మంత్రులచేతులమీదుగా ఈ బస్టాండును ప్రారంభించారు. అయితే బస్టాండును మున్సిపాలిటికిగానీ, ఆర్టీసీకి గానీ స్వాధీనం చేయలేదంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈబస్టాండులో కనీస వసతులు కరువై ప్రయాణీకులు తీవ్రంగాఇబ్బందిపడుతున్నారు. కనీసం తాగునీటి సౌకర్యం కల్పించకపోగా పరిస్థితిని గమనించిన నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి శీతలతాగునీటిని, మజ్జిగను నిరంతరాయంగా సరఫరా చేసేలా ఏర్పాటు చేశారు. వందలాదిమంది ప్రయాణీకులు నిత్యం ఇక్కడనుండి రాకపోకలు సాగిస్తూ బస్సులకోసం వేచి ఉంటుంటారు. ప్రయాణీకులు కూర్చునేందుకు కేవలం 32కుర్చీలు మాత్రమే ఏర్పాటు చేయగా వాటిలో కొన్ని దెబ్బతిన్నాయి. కనీసం బెంచీలు కూడా ఏర్పాటు చేయలేదు. దాంతో ప్రయాణీకులు అధికంగా నేలపైనే కూర్చొని వేచి ఉంటుంటారు. ప్రయాణీకుల సౌకర్యార్ధం అంటూ దుకాణాల కోసం అధికంగా గదులు నిర్మించగా కొన్నింటిని మాత్రమే ప్రారంబించగా మిగతావి తలుపులు వేయబడి దర్శనమిస్తున్నాయి. కాగా ప్రయాణీకుల సౌకర్యార్ధం భోజన, ఫలహారాల సౌకర్యం కల్పించలేదు. బస్టాండులో ప్రయాణీకులకోసం ఒకవైపు మాత్రమే అవకాశం కల్పించగా ప్రయాణీకులు అధికంగా ఉన్న సమయంలో ఇరుకుగా ఉంటుంది. వర్షం సమయంలో గాలికి వర్షపునీరు కూడా లోపలికి వెదజల్లబడుతుంటాయి. ఈ బస్టాండులో ప్రయాణీకులకు ఎవరు వసతులు కల్పించాలనే విషయమై స్పష్టత లేకుండా ఉంది. మున్సిపాలిటీనా, ఆర్టీసీనా, నిర్మించిన ట్రస్ట్ అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు పరిశీలించి ప్రయాణీకులకు తగిన కనీస వసతులు కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు.

## సెకండ్ గ్రేడ్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలతో ఉపయోగాలు అధికం : డిప్యూటీ డీఈఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల స్థాయిలో ఉపాధ్యాయులకు నూతనంగా నిర్వహించే సెకండ్ గ్రేడ్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలతో ఉపయోగాలు అధికంఉంటాయని ఆత్మకూరు డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి ఎన్‌వి జానకిరామ్ పేర్కొన్నారు. ఆయన శనివారం స్థానిక ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సెకండ్ గ్రేడ్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో ఈ కాంప్లెక్స్ సమావేశాలు క్లస్టర్ స్థాయిలో జరుగుతుండేవన్నారు. కొత్తగా ప్రస్తుతం మండల స్థాయిలో నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సమావేశాల వలన ఉపాధ్యాయులు బోధనలో తమ తమ అనుభవాలను పాలుపంచుకొని, నైపుణ్యాలను పెంపొందించు కోవచ్చు అన్నారు. బోధనపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవచ్చన్నారు. ఉన్నత పాఠశాలలో 100 డేస్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. అన్ని ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఫలితాలు నూరు శాతం సాధించాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కాంప్లెక్స్ చైర్మన్ జి.శ్రీనివాసులు, హెచ్‌ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులపై గ్రామసభ : ఎంపీడీఓ

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పేడూరు పంచాయతీ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ కార్యాచరణ ప్రణాళికపై శనివారం గ్రామ సభను సచివాలయ ఆవరణలో నిర్వహించారు. ఉపాధి హామీ పనుల అమలులో పారదర్శకత, బాధ్యతను పెంచడం ఈ సభ ప్రధాన ఉద్దేశం. గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో కే. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. 'ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవినీతి, అక్రమాలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది' అని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డులకు ఈ-కేవైసీ తప్పనిసరి అని స్పష్టం చేస్తూ, చనిపోయిన కార్డులను ఇప్పటికే సిస్టమ్ నుంచి తొలగించినట్లు తెలిపారు. అవసరమైన ప్రతీ కుటుంబానికి ఉపాధి లభించాలని ప్రభుత్వ సంకల్పం ఉందని పేర్కొన్న ఆయన, 2026-27 సంవత్సరానికి పనుల గుర్తింపు, ఆమోద వివరాలను గ్రామసభలో ప్రజలకు వివరించారు. 'ఎవరైనా ఉపాధి హామీ పనులు కోరుకునేవారు పంచాయతీ కార్యాలయంలో సంప్రదిస్తే వెంటనే పని కల్పిస్తాం. దరఖాస్తు చేసిన వెంటనే జాబ్ కార్డు అందజేస్తాం' అని ఎంపీడీవో తెలియజేశారు. గ్రామస్తులు, ఉపాధి హామీ పనులకు వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలు, సూచనలు గ్రామసభలో వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకం వలన గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామాభివృద్ధి పనులకు ఊతం లభిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ గ్రామసభలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గార్లపాటి ఔదార్యం -పేదవిద్యార్థులకు కార్పోరేట్‌విద్యయోగం

## ప్రతిభావిద్యార్థులకు 89లక్షల స్కాలర్‌షిప్‌లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడుకుచెందిన మాజీ ఉపమండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి మెంబర్, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, ఆయన సోదరులు ల్యాంకోగ్రూప్‌ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్, గార్లపాటి ఫౌండేషన్ చైర్మెన్ గార్లపాటి భాస్కరనాయుడు, ల్యాంకో చెన్నైశాఖ మేనేజర్ గార్లపాటి సుబ్బారావు సోదరుల ఔదార్యంతో అనేకమంది టెన్త్‌లో ప్రతిభ చూపే విద్యార్థులు కార్పోరేట్ కాలేజిల్లో విద్యాభ్యాసం గావించే మహత్తర అవకాశం లభిస్తోంది. వారు తమ గార్లపాటిఫౌండే షన్ ద్వారా ఇప్పటివరకు 89మందికి 89లక్షల రూపాయలు అందజేశారు. తమ స్వగ్రామమైన కరటంపాడులోని టిజెఎన్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 2005నుండి అక్కడ చదివే విద్యార్థులందరికీ యూనిఫారం దుస్తులు, నోటుపుస్తకాలు అందజేస్తుండడంతోపాటు టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 1లక్షల రూపాయలవంతున స్కాలర్‌షిప్‌లు తమ ట్రస్ట్‌ద్వారా అందజేస్తూ వారు కార్పోరేట్ కాలేజిల్లో చదువుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈస్కూల్లో ఆరుఅదనపు తరగతి గదులను, విశాలమైన స్టేజిని, ప్రహరీగోడ తదితరాలను నిర్మించారు. దాదాపు 2కోట్లరూపాయలకు పైగా ఈ పాఠశాలకు వారు వెచ్చించారు. కోట్లాది రూపాయలతో వారు వివిద సామాజికసేవలందిస్తున్నారు. దాదాపు 28లక్షల వ్యయంతో గ్రామంలో శ్మశానాన్ని ఆధునీకరించారు. ఉర్దుపాఠశాల, పంచాయతీ కార్యాలయాలకు ప్రహరీగోడలు నిర్మించారు. వందలాదిమంది వికలాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్ళు, వీల్‌చేర్స్, చేతికర్రలు, వినికిడి యంత్రాలు తదితరాలను తరచూ పంపిణీ చేస్తుంటారు. వాటర్‌ప్లాంట్లు నిర్మించి ప్రజలకు ఉచితంగా పరిశుద్ధమైన త్రాగునీటిని సరఫరాచేస్తుంటారు. ఒక మొబైల్‌వాహనం ఏర్పాటుచేసి 12గ్రామాలకు తమ సిబ్బంది ద్వారా వైద్యసేవలందించారు. గ్రామంలో పారిశుధ్యమెరుగుకు 4.5లక్షల రూపాయల విలువగల ఒక ట్రాక్టర్‌ను కూడా ట్రస్ట్ ద్వారా అందజేశారు. తమ జన్మస్థలం, తాము కనీససౌకర్యాలు లేని రోజుల్లో తమ గ్రామంలోనే విద్యాభ్యాసంగావించిన ఉన్నత పాఠశాలకు తమవంతు సాయమందించాలని, విద్యార్థులకు చేయూతివ్వాలని, వారిని ప్రోత్సహించాలని, పేదా, ధనిక తేడాలేకుండా కార్పోరేట్ కాలేజిల్లో చదువుకునే అవకాశం కల్పించాలన్న



లక్ష్యంగా తాము సేవలందిస్తున్నామని, జన్మనిచ్చిన గ్రామం, తమ నియోజకవర్గంలో తమవంతుగా సామాజికసేవలందించాలన్న లక్ష్యంగా, అందరికీ విద్య,వైద్యం, ఆరోగ్యం ఉండాలన్న ఆశయం, సంకల్పంతో తాము ఈ విధమైన సేవలందిస్తున్నామని, తాము ఉన్నత విద్యఅభ్యశించి స్థితిమంతులమై స్థిరపడినందున ఈవిధమైన సేవలందించేలా కొనసాగుతున్నామని వేణుగోపాల్‌నాయుడు పేర్కొన్నారు.

# ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

## విద్యార్థులకు బహుమతులు అందజేత




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం స్థానిక జడ్పీహైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి గీతాలు, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వి.రుక్మిణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు అలాగే చిత్రలేఖనం సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతిని ఐ.సంజన, జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి జె.వర్షిని, దేశభక్తి గీతాల్లో ప్రథమ బహుమతి పి.హబీబున్నీసా గెలుపొందారు. అనంతరం లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌తోపాటు విజ్ఞాన దాయక వినోదాత్మక, నైతిక విలువలు పెంపొందించే బాల సాహిత్యం జీవిత చరిత్రలతో పాటు దిన, వార, పక్ష, మాస పత్రికలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు ప్రతి విద్యార్థి సభ్యత్వాన్ని పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలు జయప్రదం చేయుటకు సహకరించిన హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రుక్మిణిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ లైబ్రేరియన్ కే.ప్రసన్న, ఆంగ్ల ఉపాధ్యాయులు డి.ప్రసాద్, నాణేల సేకరణ కర్త ఎండి వాయిజ్ బీడీసీ నిర్వాహకులు చలపతిరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఉపాధి హామీ కార్యాచరణ పై గ్రామ సభ




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మేజర్ పంచాయతీ పరిధిలో 2026-27 సంవత్సరానికి ఉపాధిహామీ కార్యాచరణ ప్రణాళికపై గ్రామసభ నిర్వహించారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ జాబ్ కార్డులకు ఈ కేవైసీ తప్పనిసరి అని తెలిపారు పంచాయతీ పరిధిలో సుమారు 5వేల జాబ్ కార్డులు ఉన్నాయని ప్రస్తుతం 3200 పైచిలుకు జాబ్ కార్డులు ఈ కేవైసీ చేయడం జరిగిందన్నారు. 1000 నుండి 1100 జాబ్ కార్డులు డిలీట్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన జాబ్ కార్డుదారులు కూడా ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని తెలిపారు. పనిచేసే వారికే పని కల్పించాలని సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరానికి పనుల గుర్తింపు ఆమోదం వివరాలను గ్రామసభలో తెలియజేశారు పంచాయతీ పరిధిలో ఎవరైనా ఉపాధ్యా హామీ పనులు కావాలన్న వారు పంచాయతీ కార్యాలయంలో సంప్రదిస్తే పని కల్పించడం జరుగుతుందన్నారు. పనికి వెళ్లే వారికి దరఖాస్తు చేసుకున్న వెంటనే జాబ్ కార్డు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.సుజనా డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు మండల తెలుగుదేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి సుశీల ఉపసర్పంచి జి.సుశీల క్షేత్ర సహాయకులు బి.రమణయ్య, ఎస్.శ్రీనివాసులు, కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వైద్యారోగ్య లెప్రసీ సర్వే పర్యవేక్షించిన వైద్య అధికారి సూర్య




**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యారోగ్య లెప్రసీ సర్వే చేపట్టారు. ఈనెల 17 నుండి 30వరకు వైద్యారోగ్య లెప్రసీ సర్వే నిర్వహించడం జరుగుతుందని వేపనాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీవీ సూర్య ధర్మేంద్ర తెలిపారు. ఈ మేరకు శనివారం మండలంలోని చుట్టు పాలెం గ్రామంలో నిర్వహించిన లెప్రసీ సర్వేను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ వివి సూర్య సస్పెక్ట్ కేసెస్ పరీక్షించడం జరుగుతుండడం వీక్షించారు. ఈ సర్వేలో గ్రామస్తుల్లో ఎవరికి కూడా ఎటువంటి సమస్య లేదని నిర్ధారించడం జరిగినదని వైద్యాధికారి డాక్టర్ వీవీ సూర్య తెలిపారు. అదేవిధంగా సర్వే గురించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. సచివాలయం పరిధిలో ఎంత మేరకు సర్వే జరిగింది. ఎన్ని హౌసెస్ మిగిలి ఉన్నాయని డాక్టర్ వీవీ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వే సమయంలో వచ్చిన రోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిరమ్మ, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు బుజ్జమ్మ, సునీత, 104 వైద్యారోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నంలో అయ్యప్ప స్వామి పడిపూజ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలో ఈనెల 23వ తేదీన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు స్థానిక అయ్యప్ప భక్తులు శనివారం తెలిపారు. మండలంలోని అయ్యప్ప భక్తులందరూ పెద్ద ఎత్తున తరలరావాలని పిలుపునిచ్చినారు. అందరి సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భక్తులు తెలియజేశారు.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌కి శుభాకాంక్షలు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కళ్యాణం శివ శ్రీనివాసరావు (కేకే)కి ఉదయగిరి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు, నాయకులు నిమ్మలపల్లి రామచైతన్యలు శుభాకాంక్షలు తెలియజేశారు. కేకే జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్‌గా పనిచేస్తున్నారు.

## నూతన ఏపీ ఎన్‌జీఓ అధ్యక్షునికి సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి తాలూకా ఏపీ ఎన్‌జీఓ నూతన అధ్యక్షునిగా ఎంపికైన షేక్ రియాజ్ నుశనివారం ఉదయగిరిలో పలువు ఉద్యోగులు సహచరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన్ను రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు ఆవుల రోశయ్య, టీబీ నియంత్రణ పర్యవేక్షకులు బి.వెంకటేశ్వర్లు, ఎల్‌టి నవాజ్‌లు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రియాజ్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు ఆధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎండి మన్సూర్ అలీ, బీజేపీ నాయకులు సుబ్బ రత్నం, ముస్తాఅలీ గారు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల కళాశాలలో శుభ్రత పరిశుభ్రత

▸ దోమల నివారణకు, క్రిమి కీటకాలకు మలాథిన్ స్ప్రే



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరుమండలంలోని కోడూరు పంచాయతీ ప్రైమరీ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం కోడూరు బాలికల గురుకుల కళాశాలలో ఆరోగ్య పరిశుభ్రతలో భాగంగా హెల్త్ ఇన్‌స్పెక్టర్ బెంజిమన్ కళాశాలలోని బాలికలగదులు కిటికీలు భోజనశాల పరిసర ప్రాంతాల్లో మలాథిన్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా కోడూరు పిహెచ్సి వైద్యులు మాట్లాడుతూ.. హేనాగ్రేస్‌ఆదేశాల ప్రకారం కళాశాలలోని బాలికల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని దోమలు, క్రిమి కీటకాల నివారణకు స్ప్రే చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. విద్యార్థినిలు భోజనం ముందు తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని ఇలా పరిశుభ్రత పాటించడం వల్ల విద్యార్థినిలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.

## కార్మిక చట్టాలు సరిగా లేవు.. రద్దు చేయండి

● జిల్లా సీఐటీయు నాయకులు ఆగ్రహం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్మిక చట్టాలు సరిగా లేవని కార్మికుల బతుకులు నిప్పులు పోస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలని జిల్లా సీఐటీయు నాయకులు గడ్డం అంకయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ముత్తుకూరు మండల కేంద్రంలో సీఐటీయు కమిటీ పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం జరిగింది. లేబర్ కోడ్ ఉత్తర్వుల కాగితాలను తగలబెట్టారు. కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు నాయకులు మాట్లాడారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా చట్టాలు చేయడం పరిపాలనవుతుందా అంటూ నిలదీశారు. లేబర్ కోడ్ వల్ల మహిళా కార్మికుల కూడా పరిశ్రమల్లో రాత్రుల పని చేయాలా అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 28వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం స్థానిక 28వ డివిజన్ పోస్టల్ కాలనీ, పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో వివిధ భవనాలకు సంబంధించి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేసి భవనానికి కొలతలు వేసి పరిశీలించారు. స్థానికంగా జరుగుతున్న నూతన భవనాల అనుమతులను తనిఖీ చేశారు. భవనాలకు సంబంధించిన ఖాళీ స్థలం పన్నుల చెల్లింపులను పరిశీలించారు. డివిజన్ పరిధిలో అన్ని డ్రైన్ కాలవలలో క్రమం తప్పకుండా పూడికతీత పనులు చేపట్టేలా పర్యవేక్షించాలని వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయకుండా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించేలా నిరంతరం పర్యవేక్షించాలని, తడి-పొడి వ్యర్థాలను విడిగా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకొని పరిష్కరించాలి : నూనె మల్లికార్జున్ యాదవ్




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకొని, వేగంగా పరిష్కరించాలన్న జనసేన అధినేత, మన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయానికి అనుగుణంగా, జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం (గోమతి నగర్)లో నిర్వహిస్తున్న 'జనవాణి' కార్యక్రమం నేడు కూడా విజయవంతంగా జరిగింది. శనివారం జనవాణి కార్యక్రమంలో అర్జీదారు వెంకటేశ్వర్లు పాల్గొని తమ సమస్యను విన్నవించుకున్నారు. **జనవాణి భరోసా :** అర్జీదారు సమర్పించిన వినతి పత్రాన్ని స్వీకరించిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ సమస్యను పూర్తిగా పరిశీలించి, వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరికీ విజ్ఞప్తి: ప్రతి బుధవారం, శనివారం నెల్లూరు జనసేన కార్యాలయానికి వచ్చి మీ అర్జీలను అందజేయగలరు. మీ సమస్యలకు పరిష్కారం చూపేందుకు జనసేన సిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమంలో యేటూరి రవికుమార్, మార్కెట్ సురేష్ (ఏఎంసీ డైరెక్టర్), పేనేటి శ్రీకాంత్, పవన్ యాదవ్, పర్వాచలం రాజేష్, వెంకటేశ్వర్లు, హర్ష, ఆఫీసు ఇన్‌ఛార్జ్ జమీర్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రోస్టేట్ విస్తరణపై అవగాహన కార్యక్రమం




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రోస్టేట్ విస్తరణపై అవగాహన కల్పించేందుకు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ శనివారం ఉదయం ప్రత్యేక ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ గోకుల్ నచికేత్ ముందడుగు వేశారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌లో కన్సల్టెంట్ యూరాలజిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ గోకుల్ నచికేత్ మాట్లాడుతూ.. పురుషుల్లో 40 సంవత్సరాల వయసు తర్వాత ప్రోస్టేట్ గ్రంధి క్రమంగా పెద్దదవుతూ, మూత్ర విసర్జన సమస్యలు, తరచూ మూత్రం రావడం, నిద్రలో ఇబ్బంది (నాక్టూరియా), బలహీనమైన మూత్ర ప్రవాహం వంటి లక్షణాలు కనబడతాయని తెలిపారు. చాలా మంది ఈ లక్షణాలను వయసు కారణంగా సహజమని భావించి వైద్య సలహాను ఆలస్యం చేస్తారని చెప్పారు. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే మూత్రాశయం అవరోధం, మూత్ర నిల్వ, ఇన్ఫెక్షన్లు, చివరికి మూత్రపిండాలకు కూడా నష్టం కలగవచ్చని హెచ్చరించారు. ప్రారంభ దశలోనే అల్ట్రాసౌండ్, డిజిటల్ రెక్టల్ ఎగ్జామినేషన్, పీఎస్ఏ పరీక్ష ద్వారా సమస్యను ఖచ్చితంగా గుర్తించవచ్చని తెలిపారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో అధునాతన యూరాలజీ సేవలు, లేజర్ ప్రోస్టేట్ సర్జరీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఇవి తక్కువ రక్తస్రావం, వేగవంతమైన రికవరీ, వృద్ధులకు సురక్షితమైన మార్గమని చెప్పారు. ప్రోస్టేట్ విస్తరణ ఒక వైద్య సమస్య ప్రారంభదశలోనే పరీక్షలు చేయించుకుంటే సులభమైన, సురక్షితమైన చికిత్సలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ గోకుల్ నచికేత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ లావణ్య, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీ చైర్ పర్సన్‌ను కలిసిన సీఈఓ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ సీఈఓగా నియమితులైన ఎల్.శ్రీధర్‌రెడ్డి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత కొంతకాలంగా జెడ్పి సీఈవో పోస్టు భర్తీకి నోచుకోక ఇన్చార్జి లతో కాలం గడిపారు. జిల్లా పంచాయతీ అధికారిగా ఉన్న శ్రీధర్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించి జెడ్పి సీఈఓగా నెల్లూరుకు బదిలీ చేయడంతో ఆయన జడ్పీ సీఈఓగా నియమితులయ్యారు. దీంతో ఆయనను పలువురు జిల్లా పరిషత్ అధికారులు సిబ్బంది జిల్లా పంచాయతీ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు.

## శ్రీవారు అమ్మవార్ల ఆలయ పునః నిర్మాణం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రంలో స్వయంభుగా వెలసియున్న శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహస్వామి శ్రీఆదిలక్ష్మీ అమ్మవార్ల ఆలయం పునః నిర్మాణం ఆదివారం ఉదయం 09.24 గంటలకు శంఖుస్థాపన మహోత్సవం కార్యక్రమం జరుగుతుందని పెంచలకోన క్షేత్రం శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉపకమీషనర్, కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీపెనుశిల లక్ష్మీనృసింహ స్వామి శ్రీఆదిలక్ష్మీ అమ్మవార్ల ఆలయం పునఃనిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్నికి రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొంటారని వారితోపాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని దేవస్థానం ఉప కమీషనర్, కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

## స్థానికేతరులకు ఇండ్ల స్థలాల కేటాయింపు

- చక్రం తిప్పిన వైసీపీ నేత
- ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లిగూడూరు మండలంలోని మల్లికార్జునపురం గ్రామంలో వైసీపీ ప్రభుత్వంలో అంతా తానై పెత్తనం చేసిన వ్యక్తి స్థానికేతరులకు స్థలాలు కేటాయించడం జరిగింది. ఉప్పు నూతల వెంకటరమణమ్మ, వంగిపూడి వెంకమ్మ ఈ గ్రామానికి చెందక పోయినప్పటికీ వారికి ఈ పెత్తనం చేసిన వ్యక్తి స్థలాలు కేటాయించడంపై అన్యాయమని గ్రామస్తులు సంబంధించిన అధికారులకు అనేక పర్యాయాలు ఫిర్యాదులు చేసినప్పటికీ కనీసం వాటిపై విచారణ చేయకపోవడాన్ని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో ఎంతోమంది స్థలాలు లేని పేద వర్గాలు ఉన్నప్పటికీ పెత్తనం చేసిన నేత అక్రమాలపై విచారణ చేపట్టాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. స్థానికేతరులకు కేటాయించిన స్థలాలు రద్దుచేసి అర్హులైన వారికి అందించాలన్నారు.

## శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులకు సూచనలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు నుండి శనివారం శబరిమల బయలుదేరిన అయ్యప్ప భక్తులు పంబానదిలో స్నానమాచరించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ వర్షిత పలు సూచనలు చేశారు. పంబానదిలో ఈ కోలై అనే బ్యాక్టీరియా ఉండడం వలన ఆ అమీబా బ్యాక్టీరియా మానవ శరీరంలోనికి వెళ్లి హాని చేస్తుందని తద్వారా మనిషి ప్రాణానికే ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. అందువల్ల అయ్యప్ప భక్తులు పంబానదిలో స్నానమాచరించేటప్పుడు ముక్కులోకి, నోట్లోకి, చెవులలోకి నీరు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఎవరికైనా జ్వరము, జలుబు, దగ్గు, వాంతులు, విరోచనాలు వంటివి అయితే వెంటనే వైద్యులను కలిసి చికిత్స పొంద వలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ఎం.రాధాకుమారి, ఎం.వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది శివరూపిణి, ఆశా కార్యకర్తలు సీత, లత తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం : ఎంపీ గురుమూర్తి పలు సూచనలు

### కలత్తూరు గ్రామ పునరుద్ధరణకు కోటి రూపాయల ఎంపీ నిధులు కేటాయిస్తామని ప్రకటన




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) శనివారం తిరుపతి జిల్లా కలెక్టరు సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో దిశ కమిటీ ఛైర్మన్ హెూదాలో తిరుపతి ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సమస్యలు చర్చకు వచ్చాయి. కలత్తూరు గ్రామ పునరుద్ధరణకు 1 కోటి రూపా యల ఎంపీ నిధులు కేటాయిస్తామని తెలియజేశారు. కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలలో జరిగిన నష్టానికి సరైన పరిహారం అందించాలని ఎంపీ సూచించారు. ఈ వరదలో గ్రామంలోని అందరి ఇళ్లలోని గ్యాసు సిలిండర్లు కూడా కొట్టుకు పోయాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు సిఎస్ఆర్ కింద వారికి మరలా సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని కోరారు. దళితులు, వెనుకబడిన వర్గాలు ఎక్కువగా నివసించే గ్రామాలను అభివృద్ధి చెందిన ఆదర్శ గ్రామాలుగా మార్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కోసం వెచ్చించవలసిన రూ.10కోట్ల నిధులను ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎంపీ నిధులతో చేపట్టే పనులకు ఫీజబిలిటీ రిపోర్ట్, బిల్లుల చెల్లింపు ప్రక్రియలో జాప్యం జరుగుతుందని, లోపాలు సరిచేసుకొని ఒక నిర్దిష్టమైన ప్రణాళికా రూపొందించాలని ఆదేశించారు. సాగరమాల రహదారులు నిర్మిస్తున్న ప్రాంతాలలో సర్వీసు రోడ్లు నిర్మించకపోవడం వలన ఆ ప్రాంతాలు అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా రైతులు పంట పొలాలలోకి వెళ్లాలన్నా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. మరోసారి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపవలసిందిగా కలెక్టరుని కోరగా ఆయన తన సమ్మతిని తెలియజేశారు. తిరుపతి జిల్లాలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధి (సిఎస్ఆర్) కింద సుమారు రూ.180కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, ఎక్కడో ఖర్చు చూపుతున్నారని, కనీసం 40 శాతం నిధులు జిల్లాలో ఖర్చు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరుని కోరారు. ఆ నిధులను అత్యవసర సమయాలలో వినియోగించుకోవచ్చని ఎంపీ తెలిపారు. అంగన్‌వాడీ పిల్లల్లో జన్యులోపాలతో ఉండే వారిని ఎంత మందిని గుర్తించారని ఎంపీ ప్రశ్నించగా అందుకు అధికారులు సమాధానం ఇస్తూ ప్రస్తుతానికి చంద్రగిరి నియోజకవర్గంలోని మూడు పంచాయితీలలో పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు జిల్లా మొత్తం అమలు చేయాలని ఎంపీ కోరగా విడతాల వారీగా జిల్లా మొత్తం విస్తరిస్తామని జిల్లా కలెక్టరు తెలిపారు.

## రక్తదానంతో ప్రాణదాతలు కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అత్యవసర పరిస్థితుల్లో ఒక యూనిట్ రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడి ప్రాణదాతలుగా కావాలని వెటర్నరీ సైన్స్ కళాశాల డిన్ డాక్టర్ వి.వైకుంతరావు, అసోసియేట్ గ్రీన్ డాక్టర్ పి.జగపతి రామయ్య పిలుపునిచ్చారు. వెటర్నరీ సైన్స్ కళాశాల పరీక్ష హాల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం శనివారం నిరూపించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన మహెూన్నత సేవలో భాగస్వాములైన రక్తదాతలను వారు అభినందించారు. ప్రతి యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు. ఇందులో43 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన దాతలను అభినందించి ప్రోత్సాహక సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తిరుపతి ఖజానాథికారి ఎం.వెంకట సుబ్బారావు, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.స్వేథ, డా.స్వేథకాంతి, డా.టి.వి.చైతన్య కుమార్, డా.ఎ.తేజ, కళాశాల అధ్యాపకులు డా.సుదీర్, డా.మురళి, డా.ఎం.శ్రావంతి, డా. యు.వినోద్ పాల్గొన్నారు.



## రోసనూరులో రెజ్లింగ్ జట్టు ఎంపికలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సోమవారం 24వ తేదీన పెళ్లకూరు మండలంలోని రోసనూరు రాజుపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రెజ్లింగ్ జట్టు ఎంపికలు జరుగుతాయని ప్రెసిడెంట్ ఎన్.సురేష్ అన్నారు. వారు మాట్లా డుతూ జిల్లా పరిధిలో ఉన్న రెజ్లింగ్ క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చన్నారు. అదేవిధంగా క్రీడాకారుల వయసు 2005 జన్మించిన వారు మాత్రమే ఉండాలని 2006, 2007లో జన్మించిన వారు తప్పనిసరిగా మెడికల్ సర్టిఫికెట్ తీసుకొని రావాలన్నారు. పురుషుల ఫ్రీ స్టైల్ విభాగంలో 57, 61, 65, 70, 74, 79, 86, 92 పురుషుల గ్రీకో రోమన్ విభాగంలో 55, 60, 63, 67, 72, 77, 82, 87 మహిళల ఫ్రీ స్టైల్ విభాగంలో 50, 53, 55, 57, 59, 62, 65, 68లో జిల్లా జట్టు ఎంపికలు జరుగుతాయి. వివరాలకు 9000024837 సంప్రదించాలన్నారు.

## మొబైల్ డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్

### రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి మంగళం రోడ్డులో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు, సెల్ ఫోన్ వినియోగిస్తూ ద్విచక్ర వాహనాలు నడపుతున్న వారిపై కేసులు నమోదు చేసి, రవాణాశాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ తనిఖీలలో 22 ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదు చేశారు. చరవాణి వినియోగిస్తూ వాహనం నడుపుతున్న పదిద్విచక్ర వాహనాలపై, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న మరో పది వాహనాలపై డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుతున్న రెండు వాహనాలపై కేసులునమోదు చేశారు. మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ మోటార్ వాహనాల సెక్షన్184 ప్రకారం మొబైల్ ఫోన్ డ్రైవింగ్ చేసేవారికి మొదటిసారిగా 1500 రెండవసారి అదేవాహనాన్ని వినియోగిస్తూ మొబైల్ డ్రైవింగ్ చేసిన పక్షంలో రూ.10వేలు వరకు అపరాధ రుసుం ఉంటుందని తెలియజేశారు. ఈ తనిఖీల్లో సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి స్వర్ణలత పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరి మృతి, ఒకరికి తీవ్ర గాయాలు




**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** గంగాధరనెల్లూరు మండలంలో విషాదం చోటుచేసుకుంది. ఆర్టీసీబస్సు బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. స్థానికుల వివరాల మేరకు బైక్‌పై ముగ్గురు వ్యక్తులు గంగాధర నెల్లూరు నుంచి ఎట్టెరికి వెళుతుండగా మోత రాంగనపల్లె వద్ద ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. బైక్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలిపారు. చనిపోయిన వ్యక్తులు అరుణాచలం(63) అతను కోటా గరం గ్రామానికి చెందిన వ్యక్తి, మరో వ్యక్తి కుమార్(52) ఈఆర్ కండ్రిగ గ్రామానికి చెందిన వ్యక్తి వ్యక్తిగా గుర్తించారు. చనిపోయిన వ్యక్తులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దేసయ్య(55) తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించారు. సీఐ శ్రీనివాసతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డిగ్రీ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ఆర్ట్స్ కళాశాల అటానమస్ హెూదాలు డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడవ సెమిస్టర్ ఫలితాలను శనివారం విడుదల చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరిగిన మూడవ సెమిస్టర్ ఫలితాలను పదిరోజల వ్యవధిలోనే అటానమస్ హెూదాలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల విడుదల చేయడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా అటానమస్ హెూదాలో కళాశాల పనిచేస్తోందని వెల్లడించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ చలపతి, కే.కామేశ్వర్రావు, పరీక్షల విభాగం సిబ్బందిని ఆయన అభినందించారు.



## స్టాఫ్ గేమ్స్‌లో ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఇంటర్ కాలేజిట్ స్టాఫ్ గేమ్స్ టోర్నమెంట్లో టెన్నిస్, షటిల్ విభాగాలల్లో ఎస్వీ ఆర్ట్స్‌కళాశాల అధ్యాపకులు ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. ప్రతిభ చూపి విజేతలైన అధ్యాపకులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వేణుగోపాల్ రెడ్డి కళాశాలల్లో శనివారం ప్రత్యేకంగా అభినందించారు. టేబుల్ టెన్నిస్ విన్నర్స్‌గా ఎకనామిక్స్ హెచ్డీ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్‌రాజు నిలవగా, షటిల్‌బ్యాట్మెంటన్ డబుల్స్ విన్నర్స్‌గా పీడీ డాక్టర్ ఎస్.ముస్తాక్ అహ్మద్, కెమెస్ట్రీ అధ్యాపకులు ప్రభాకర్ గెలుపొందారు. త్రోబాల్ విన్నర్స్‌గా, బాల్‌బ్యాట్మెంటన్ రన్నర్స్‌గా డాక్టర్ ఎం.వాణి జట్టు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరావు అధ్యాపకులు మధుసూదన్ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## శ్రీకోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధికి సమష్టిగా కృషి చేయండి





**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పురాతనమైన, ఎంతో విశిష్టమైన శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం అభివృద్ధికి కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. చిత్తూరు చర్చి వీధిలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా సి.మధు నాయుడు, మరో 9 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీమీద నమ్మకంతో పదవులు అప్పగించారని, దేవస్థానానికి, కూటమి పార్టీలకు మంచి పేరు తీసుకొస్తూ, హిందూ ధర్మ పవిత్రతను కాపాడాలన్నారు. సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, కూటమి పార్టీల నాయకులు వెంకటేష్ యాదవ్, అట్లూరి శ్రీనివాసులు, ఆరణి కవిత, తెదేపా నగర, మహిళ విభాగం నాయకులు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వీహెచ్పీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచున విద్యుత్ స్తంభం

● కర్రల అండతో కాలం వెళ్లదీత ● మార్చాలంటూ స్థానికుల మొర ● పట్టించుకోని విద్యుత్ అధికారులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ఆర్టీసీ బస్టాండ్ పడమర వైపు వీధిలో ఉన్న ఒక విద్యుత్ స్తంభం ఎప్పుడైనా నేలకొరిగేటట్లుగా, అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఈ స్తంభం కూలిపోయే స్థితికి చేరుకోవడంతో, స్థానికులు భయపడి దానికి కర్రలను ఆసరాగా నిలబెట్టారు. దీంతో ఆ కర్రలే ఆ స్తంభానికి తాత్కాలికంగా రక్షణగా నిలిచాయి. విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏ చిన్నపాటి సమస్య వచ్చినా, ఈ స్తంభం కూలిపోయి పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ శిథిలావస్థకు చేరిన స్తంభాన్ని మార్చాలని కోరుతూ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోతున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ విద్యుత్ స్తంభాన్ని తక్షణమే మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# శాంతినగర్‌లో ఆక్రమణలజోరు

- అటకెక్కిన విచారణ
- పట్టించుకోని అధికారులు
- కోట్లవిలువగల భూమికబ్జా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఆక్రమణకు అడ్డుఆపూ లేకుండా ఉంది. రోడ్డు, తిప్ప, వాగు పోరంబోకు స్థలాలు యధేచ్ఛగా ఆక్రమించుకొని పెద్దపెద్ద నిర్మాణాలు చేయడం తెల్సిందే. కాగా మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌వద్ద నాలుగేళ్ళుగా యధేచ్ఛగా ఆక్రమణల పర్వం సాగుతుండగా అధికారులు పట్టించుకోవడం లేదు. కొందరు అధికారులే ఆక్రమణ దారులకు అండగా ఉన్నారన్న ప్రచారం సాగుతుండేది. ఇటీవల అక్కడ షాపింగ్‌కాంప్లెక్స్‌లు కూడా వెలిశాయి. కాగా 2022లో ఈ ఆక్రమణల పర్వంగురించి మేజర్‌న్యూస్ ప్రచురించగా అప్పటి ఆర్డీవో చైత్రవర్షిణి స్పందించి 20మంది సిబ్బందిని నియమించి సర్వేచేయించి నివేదికలు తెప్పించారు. అక్కడ గతంలో 116 ప్లాట్లతో పభుత్వం లేఅవుట్ వేసి దాదాపు 70మందికి పట్టాలిచ్చారని చెబుతుండేవారు. లేఅవుట్‌కు ఆవల కూడా స్థలాలుండేవి. కాగా 12మంది మున్సిపల్ సిబ్బంది శాంతనగర్ లేఅవుట్‌కు ఆవల స్థలాలు ఆక్రమించుకొని చిన్నపాటి రేకుల ఇళ్ళు నిర్మించారు. వారిలో ఒక్కరు మాత్రమే అర్హులని, మిగతా వారు పట్టాలిచ్చేందుకు కూడా అర్హులు కాదంటూ ఆర్డీవో నిర్ధారించగా తహశిల్దారు వారికి నోటీసులు కూడా ఇచ్చారు. అయినా వారు ఖాతరుచేయకపోగా వాటిని తొలగించే చర్యలు చేపట్టలేదు. మరికొందరు నాటి అధికారనేతల సహకారంతో స్థలాలను ఆక్రమించుకున్నారు. కొందరైతే రెండేసి, మూడేసి స్థలాలు కూడా ఆక్రమించుకున్నారని, కొందరు విక్రయించారని పలువురు చెబుతుంటారు. ఈవిషయమై అధికారుల దృష్టికి వెళ్ళినా పట్టించుకోలేదని పలువురు చర్చించుకుంటుండగా అధికారులు విచారణ జరిపినా ఎలాంటి చర్యలు లేవు.. కోట్లాదిరూపాయల విలువగల ప్రభుత్వ స్థలాలను యధేచ్ఛగా ఆక్రమించుకుంటున్నా, అదీగాక మున్సిపల్, రెవిన్యూ, హౌసింగ్ సిబ్బంది ఆక్రమించుకున్నా, నిర్మాణాలు సాగించినా బినామిపేర్లు అని ప్రచారం జరుగుతున్నా అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకుండా మౌనం దాల్చారు. ఇంతగా విచ్చలవిడి ఆక్రమణలపట్ల అధికారయంత్రాంగం స్పందించకపోవడం పలు సందేహాలకు తావిచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇంతటి దోపిడీ వ్యవహారం ఆత్మకూరులో సాగుతుందని, మరెక్కడా ఇలాంటి విచ్చలవిడి పరిస్థితి ఉండబోదని, నాటి ప్రభుత్వంలోని వారే విపరీతంగా ఆక్రమించుకోవడం, అత్యంత విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఖచ్చితంగా వ్యవహరించే ఆత్మకూరు ఆర్డీవో స్పందించి సమగ్రంగా విచారణ,సర్వే చేయిస్తే వాస్తవాలన్నీ వెల్లడికాగలవని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. మరి చర్యలకు పూనుకుంటారేమో చూడాల్సి ఉంది.

# అన్నదాత సుఖీభవతో రైతు కుటుంబాల్లో సంబరాలు

## చౌటపాలెం పీఏసీఎస్ చైర్మన్ వ్యాఖ్యలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం రైతు కుటుంబాల్లో ఆనందం నింపుతోందని చౌటపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ రావూరు రాధాకృష్ణ నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం, గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే అధిక నిధులను మంజూరు చేసి రైతులకు నేరుగా ఆర్థిక ఊతం అందించారని ఆయన పేర్కొన్నారు. పీఎం కిసాన్ కింద రూ.2వేలు, అన్నదాత సుఖీభవ కింద రూ.5వేలు మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ కావడంతో మండలంలోని రైతుల్లో పండగ వాతావరణం నెలకొంది.రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాధాకృష్ణ నాయుడు తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటపాలెం పీఏసీఎస్‌తోపాటు మొత్తం వెంకటాచలం మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు ఆయన వెల్లడించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు పలు పథకాలను అమలు చేస్తూ వ్యవసాయ కుటుంబాల ఎదుగు ముందుకు వేసేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన ప్రశంసించారు.

# విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువులో పోటీ తత్వం అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బ్రాహ్మణక్రాక శ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మారెళ్ళ బ్రహ్మారెడ్డి తెలిపారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా శనివారం విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు గౌస్ బాషా ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ పద్మనాభ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో నడచి భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్పీ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లోని జడ్పీ సీఈఓ చాంబర్లో జడ్పీ సీఈఓగా ఎల్.శ్రీధర్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. జడ్పీ సీఈఓగా ఉన్న విద్యారమ జూన్ 11వ తేదీ శ్రీకాళహస్తికి బదిలీ కావడం తెలిసిందే. దీంతో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఈవోగా ఉన్న మోహన్ రావుకు సీఈవోగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. అప్పటినుండి మోహన్ రావు ఇన్‌చార్జ్ జెడ్పి సీఈఓగా ఉన్నారు. జిల్లా పంచాయతీ అధికారిగా ఉన్న శ్రీధర్ రెడ్డిని జెడ్పి సీఈవోగా ప్రభుత్వం నియమించడంతో ఆయన జడ్పీ సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా ప్రజా పరిషత్ అధికారులు, ఉద్యోగులు కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి జిల్లా ప్రజా పరిషత్‌కు సంబంధించిన సబ్జెక్టు పై వారితో సమీక్షించారు.

# ఇన్‌చార్జ్ డీపీఓగా వసుమతి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** డివిజనల్ డెవలప్మెంట్ అధికారిగా ఉన్న వసుమతికి జిల్లా పంచాయతీ అధికారినిగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో నెల్లూరు రూరల్ ఎంపీడీఓగా ఆమె పనిచేస్తున్నారు. అలాగే కొంతకాలం జిల్లా పంచాయతీ అధికారినిగా జడ్పీ సీఈఓగా ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టి ఉన్నారు. ఇక్కడున్న జిల్లా పంచాయతీ అధికారి ఎల్.శ్రీధర్ రెడ్డికి జడ్పీ సీఈఓగా ప్రభుత్వం నియమించడంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జ్ డీపీఓగా వసమతిని నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మంత్రి, ఎమ్మెల్యేల పర్యటన విజయవంతం చేయండి

**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రం శ్రీ పెనుశిల లక్ష్మి నృసింహ స్వామి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం పున: నిర్మాణ్ణం శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరుగుతుందని తెలుగు దేశం జనసేనం బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పెంచలకోన దేవస్థానం మాజీచైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, రాపూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్ను అశోక్‌రెడ్డి తదితరులు పిలుపునిచ్చారు. శ్రీ స్వామి అమ్మవార్ల ఆలయ పున: నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ తదితరులు పాల్గొంటున్నారని పెంచలకోన దేవస్థానం మాజీచైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, రాపూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి తదితరులు శనివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. స్వామివారి భక్తులు పాల్గొని శ్రీఆదిలక్ష్మమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు ఇరువురు సంయుక్తంగా కోరారు.

# మ్యాపింగ్ పేరుతో పలువురికి ఇక్కట్లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పెన్షన్లు, రేషన్‌కార్డులు, కార్డుల్లో మార్పులు,చేర్పులు, ఇతర ప్రభుత్వ సంక్షేమపథకాలకు మ్యాపింగ్ అనేది ఇబ్బందికరంగా మారిందని పలువురు వాపోతున్నారు. సర్వే పేరుతో కొందరు సిబ్బంది ఆయా కుటుంబాలవారిని వివరాలు అడగకుండానే వివరాలు నమోదు చేసుకొని మ్యాపింగ్ చేశారని చెబుతున్నారు. ఒక కుటుంబంలోని కుమారులు, కుమార్తెలు వివాహానంతరం ప్రత్యేకంగా ఉంటూ ప్రత్యేక రేషన్‌కార్డులు పొందినా ఒకే ఇంట్లో వేర్వేరు పోర్షన్లలో ఉన్నా ఒకే ఇల్లుగా ఆన్‌లైన్‌లో ఈ మ్యాపింగ్ చూపుతోంది. ప్రత్యేకంగా రేషన్‌కార్డు ఉన్నా ప్రత్యేక కుటుంబంగా పరిగణించకుండా రెండు కార్డులవారికి ఇబ్బందిగా మారిందని, ఒక కార్డులో వారి ఇంటిస్థలం, విద్యుత్‌బిల్లులు అధికంగా ఉన్నా, ట్యాక్స్‌లు చెల్లిస్తున్నా మరో కార్డుదారులు కూడా రేషన్‌కార్డుకు అర్హత కోల్పోతున్నారని పలువురు వాపోతున్నారు. సంక్షేమ పథకాలకు తక్కువ వేతనాలున్న అంగన్‌వాడీలు, రెవిన్యూసహాయకులు తదితరులకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలంటూ సంక్షేమపథకాలకు అర్హత లేకుండా ఉందని వారంతా తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు. ప్రభుత్వం వాస్తవపరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని, అంగన్‌వాడీలు, గ్రామసహాయకులు, మున్సిపల్ కార్మికులు తదితరాల వేతనాలను పరిగణనలోకి తీసుకోవాలని, అందరికీ సంక్షేమపథకాలందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

